

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23 ఆగస్టు 2024 13పేజీలు





# పంచాయతీ ఎన్నికలు
# మరింత ఆలస్యం..??

- మరికొన్ని నెలలు ప్రత్యేక పాలనలోనే..
- కులగణన తర్వాతే ఎన్నికలు..?
- ఇంకా పూర్తికాని ఓటర్ల తుది జాబితా..
- ఆశవాహుల్లో నిరుత్సాహం...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక సంస్థలు భాగమైన గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహణ ఇప్పుడు అప్పుడే జరిగేటట్టు కనబడటం లేదు. దీనికి కారణం కుల గణన ముఖ్యమైనదిగా తెలుస్తుంది. ఇప్పటివరకు పూర్తిగా ఓటర్ల జాబితా కూడా రూపొందించక పోవడం ఎన్నికలు ఆలస్యమయ్యేలా కనబడుతుంది. ప్రభుత్వం నుండి కూడా స్పష్టమైన సంకేతాలు లేకపోవడం దీనికి బలం చేకూరుస్తుంది. దీనితో గత జనవరి నెల నుండి కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు మరికొన్ని నెలలు కొనసాగేలా ఉన్నాయి. బీసీ కుల గణన జరగాకే ఎన్నికలు నిర్వహించాలని... తద్వారా రిజర్వేషన్లు మార్పు చేయాలని బిసి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం కుల గణన తర్వాతనే ఎన్నికలు నిర్వహించేలా ఉంది. రేపో మాపో పంచాయితీ ఎన్నికలు జరుగుతాయన్న ఆలోచనలో ఉన్న ఆశావాహులు ఈ పరిణామాలతో కొంత నిరుత్సాహానికి గురవుతున్నారు.



## శివంగలపల్లిలో
# ఆగని అటవీ భూముల ఆక్రమణ

- అధికారుల అండతోనే చదును
- అటవీ సంపదను కాపాడాలని గ్రామస్తుల వేడుకోలు

**సూర్య కోనరావుపేట**

ఇటీవల కోనరావుపేట శివారులోని అటవీ భూమిని ఆక్రమించి ఫారెస్ట్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన దంపతులపై కేసు నమోదు చేసిన విషయాన్ని మరువకముందే శివంగలపల్లిలో అటవీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు.అటవీ భూమిని అక్రమార్కులు అక్రమంగా ఆక్రమిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లి అటవీ శివారులో కుమ్మరి గుట్ట ప్రాంతంలో అక్రమార్కులు అటవీ భూమిని అక్రమంగా చదును చేసి ఆక్రమణకు యత్నిస్తున్నారు.కొంతమంది అక్రమార్కులు అటవీ భూమిపై కన్నేసి చెట్లను తొలగించి అటవీ భూమిని చదును చేస్తున్నారని, అధికారులకు విన్నవించిన (మిగతా 2లో)





## రాజన్న ఆలయంలో
# ఏసీబీ అధికారుల తనిఖీలు

- పలు విభాగాల రికార్డుల పరిశీలన

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఏసీబీ, విజిలెన్స్, మెట్రాలజీ శాఖల అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సిఐలు తిరుపతి, కృష కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలోని లడ్డు (మిగతా 2లో)



## కొలనూరులో వ్యక్తి
# దారుణ హత్య

**సూర్య ఓదెల**

మండలం కొలనూర్ గ్రామంలో బుధవారం రాత్రి మాటూరి విజయ్ అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశారు. మృతుడు గతంలో హోంగార్డుగా పని చేశాడు. కరాటే మాస్టర్‌గా చాలామంది విద్యార్థులను ఆత్మ రక్షణ విద్యలో నిష్ణాతులను చేసిన విజయ్ గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు (మిగతా 2లో)



# రైతుల ఉసురు పోసుకుంటే...కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవు

### - బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులకు శఠగోపం పెట్టిన రేవంత్ సర్కారు...రైతుల ఉసురు పోసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కరీంనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశానుసారం కలెక్టర్ కార్యాలయం ముందు రైతు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పాలనలో సాగునీళ్లు లేక పొలాలన్ని బీళ్లు ఉండేవని వర్షం పడితేనే పత్తి పంట సాగయ్యేదని... 2014లోకేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రైతుబంధు ద్వారా ఎకరాకు 10వేల సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని రైతురుణమాఫీ చేస్తామని పూర్తి స్థాయిలో చేయలేదని, రైతుభరోసా ద్వారా 7500లు ఇస్తామని ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కు 2లక్షల రుణమాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామని ధర్నా అనంతరం డిఆర్ఓ పవన్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నాకార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామ కృష్ణ రావు, మేయర్ సునీల్ రావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ గ్రంథాలయ సంస్థ



చైర్మన్ పొన్నం అనిల్ కువ ార్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, కరీంనగర్ రూరల్ మండల్ మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కరీంనగర్ రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకొత్తపల్లి మండల అధ్యక్షులు కసారపు శ్రీనివాస్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు కుల్దీప్, యూత్ ప్రధాన కార్యదర్శి సాయి,బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు బొంకూరు మోహన్, బిఆర్ఎస్ కార్పొరేటర్లు కౌన్సిలర్లు ,బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీనా యకులు, పార్టీ కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రాజన్న ఆలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

తయారీ, లడ్డు అమ్మకం, గోదాం, అన్నదాన సత్రం, ధర్మశాలలు, ఆడిట్, శానిటేషన్, తదితర విభాగాల్లో పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ విభాగాల్లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందనే ఆరోపణలు వస్తుండడంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందించనున్నట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఏసీబీ, విజిలెన్స్, తూనికల కొలతలు అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించడంతో ఆయా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులలో గుబులు మొదలైంది.

# కొలనూరులో వ్యక్తి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

గురయ్యాడు. భూవివాదం హత్య జరిగి ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. మృతుడికి భార్య ఇద్దరు బిడ్డలు, ఒక కొడుకు ఉన్నారు. పెద్దపల్లి ఏసీబీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# శివంగలపల్లిలో ఆగని అటవీ భూముల ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులకు, మండల సర్వసభ్య సమావేశంలో ఉన్నతాధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణకు గురవుతున్న అటవీ భూమిని కాపాడి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రామడుగు ప్రజలపై ఎమ్మెల్యే సత్యం చిన్నచూపు

**సూర్య / కొత్తపల్లి , రామడుగు**

రామడుగు మండల ప్రజలపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మొదటినుంచి చిన్నచూపు చూస్తున్నారని చొప్పదండి అసెంబ్లీ నియోజక వర్గం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు.స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జిని ప్రారంభించకుండా ఎమ్మెల్యే సత్యం ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. మా కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన బ్రిడ్జిని కూడా ప్రారంభించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో రామడుగు ప్రజలకు తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలి కానీ ఎమ్మెల్యేగా గెలిచాక సత్యం ఇలా రామడుగు ప్రజలపై కక్ష సాధింపు రాజకీయాలు చేయడం ఆయనకు తగదని హితవు పలికారు. మా కెసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన బ్రిడ్జి కనుకనే ఎమ్మెల్యే సత్యంకు కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు రావనే



ఉద్దేశంతోనే బ్రిడ్జ్ ప్రారంభానికి ముందుకు రావడం లేదని ఆయన దుయ్యబట్టారు. వర్షం పడితే చాలు బ్రిడ్జి మీద వాహనాలు దిగబడడం ఎమ్మెల్యే సత్యం కళ్ళకు కనబడడం లేదా అని మండిపడ్డారు. పాత బ్రిడ్జి తో ప్రజలు కష్టాలు పడతారని ముందు చూపుతో మా కేసీఆర్ ప్రభుత్వం కొత్త బ్రిడ్జిని మంజూరు చేసి నిర్మించింది అని, కానీ ఎమ్మెల్యే సత్యం కావాలనే బ్రిడ్జి ప్రారంభోత్సవం చేయడం లేదని ఆరోపించారు .రామడుగు ప్రజలు ప్రతిరోజు తమ రోజువారి కార్యకలాపాల కోసం అనునిత్యం బ్రిడ్జిపై నుండి రాకపోకలు కొనసాగిస్తారని అన్నారు. ప్రజలు ప్రతిరోజు ఎన్ని కష్టాలు పడుతున్న ఎమ్మెల్యే సత్యం కళ్ళకు కనపడతలేదా అని ఎద్దేవా చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే కళ్ళు తెరిచి రామడుగు ప్రజలను బ్రిడ్జి కష్టాలనుండి విముక్తి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఎమ్మెల్యే సత్యం కు రామడుగు మండల ప్రజల చేత తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మా కెసిఆర్ ప్రభుత్వంలో మంజూరై పూర్తి చేసిన బ్రిడ్జిని కూడా సకాలంలో ప్రారంభించకుండా మండల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే సత్యం బ్రిడ్జిని ప్రారంభించడం తన చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. రామడుగు మండలం పై ఎమ్మెల్యే సత్యం మొదటి నుండి కాస్త చులకన భావమే ప్రదర్శిస్తున్నాడని అందుకు నిదర్శనమే బ్రిడ్జి కష్టాలని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సత్యం కమిషన్ల ను ప్రక్కన పెట్టి, బ్రిడ్జి కష్టాలనుండి ప్రజలను గట్టెక్కించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసు,రవీందర్ ,నాంపల్లి ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ టీచర్లతో విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. వారి వెంట ఆర్డిఓ మధు సుధన్, తహసీల్దార్, ఎంపిడిఓ, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ నీ పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ చక్రధర్ రావు, ముద్దసాని రంగన్న ,పులి కృష్ణ, వసీం అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.



# కేజీబీవీలో ‘ పరిచైయ్ ‘ శిబిరం ప్రారంభం

**సూర్య ఇల్లందకుంట**

హైదరాబాద్ కు చెందిన వాయిస్ 4 గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పది రోజుల పరిచైయ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాల్లో యుక్తవయసులోని బాలికలకు అవసరమైన జ్ఞానం, జీవిత నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసించే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి, ఉన్నత విద్యను అభ్యసించడానికి, వివిధ రంగాలలో ఉపాధి పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చడానికి వాయిస్ 4 గర్ల్స్ స్థాపించబడిందని, హైదరాబాద్ కు చెందిన వాయిస్ 4 గర్ల్స్ అనే ఎన్జీవో ప్రస్తుతం పది రోజుల “ హర్ వాయిస్ ‘ క్యాంపు, పరిచయ్ మొదటి దశను నిర్వహిస్తోందని, ఈ శిబిరంలో బాలికలు, యుక్త వయస్సు, రుతుక్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకుంటారన్నారు. ఈ విద్యా శిబిరాలు 10 రోజులపాటు 12 కేజీబీవీ పాఠశాలలో 1500 బాలికలు ప్రస్తుతం ఈ శిబిరానికి హాజరవుతున్నారని, సంవత్సరానికి మూడుసార్లు శిబిరాలను నిర్వహించడం ద్వారా భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అట్టడుగున ఉన్న యుక్తవయసులోని బాలికలకు సాధికారం కల్పించేందుకు వాయిస్ 4 గర్ల్స్ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీ ఓ రాజేశ్వర్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

సూర్య-కోరుట్ల

ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కోరుట్ల నియోజకవర్గ స్థాయి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి తరపున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమలు నిర్వహిస్తు



న్నామని కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికా లేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు చీటి వెంకటరావు, మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, దారిశెట్టి రాజేష్, వన తడుపుల అంజయ్య, పిడుగు సందయ్య, పల్లి తుక్కయ్య, రహీం పాషా, బైరి విజయ, నియోజకవర్గనికి చెందిన మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

సూర్య జగిత్యాల



కలకత్తా వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠిన ంగా శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జగితాృలలో గురువారం ప్లే కార్డ్స్ తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు చందు మాట్లాడుతూ కలకత్తాలో ఆర్ కే జి ఆర్ వైద్య విద్యార్థి మౌనితపై అతి కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనలో ఎన్నో అనుమానాలు బయటికి వస్తున్న పరిస్థితి కనిపిస్తున్నదన్నారు. నిందితుల్ని ఒకరుగానే చూపిస్తున్నారు దీనిపై సమగ్ర మైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళల పైన జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలవ ంవుతున్నాయని విమర్శించారు. ఫోస్కో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి దేశంలో మహిళలకు విద్యార్థి దశలోనే సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అందించి మానసికంగా ధైర్యంగా ఉండే విధంగా శిక్షణ అందించాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి, చట్టాలను పకడ్బందీగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ నాయకులు రాహుల్, అక్షయ్, మావిజ్,జియా,అయాన్, మనోజ్, రిషి, సమీద్, షాజాద్ పాల్గొన్నారు

## అరులైన ప్రతి రైతుకు రుణమాఫీ

### -కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

సూర్య మెట్‌పల్లి



సీఎ రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జ్ నర్సింగ రావు ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఏకకాలంలో ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేస్తామన్న మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి ఆ దిశగా నిధులు సేకరించి బ్యాంకులకు విడతల వారీగా చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని ఇది చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదారి పట్టించి రుణమాఫీ పై రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకుల ట్రాప్లో పడొద్దని మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో నిధులు విడుదల కాగానే ఇంకా మిగిలి ఉన్న రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తున్న ఘనతా సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. రుణమాఫీ కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అవుతుందన్నారు.

## మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

సూర్య -కోరుట్ల



జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు గా ఎన్నికైన చెదలు సత్యనారాయణ పటేల్ (సత్తన్న)ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు.గురువారం పేట భాస్కర్ నివాసంలో. ఈనెల25 న జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న చెదలు సత్తన్న నూతన కమిటీ ఆహ్వాన పత్రికను ఇచ్చేందుకు వచ్చిన సందర్భంగా జిల్లా అధ్యక్షు డితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్ పటేల్ ను పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. జిల్లాలో మున్నూరుకాపు సంఘంను , వివిధ కుల సంఘాలను ప్రజాసంఘాలను బలోపేతం చేసే దిశలో జిల్లా నూతన అధ్య క్షులు కార్యవర్గం ముందుకు వెళ్ళాలని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్నూరుకాపు ఆమ్ సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, కాపు సంఘ నాయకులు అదే రాజన్న, మానాల.భూమయ్య, సుతారి నరేందర్,కోరవేణి రమేష్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణ జరగాలి

### -సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్

సూర్య జగిత్యాల



ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఆగష్టు 23న నిర్వహించే బ్లాక్ డే ని విజయవంతం కోసం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 23న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరు తప్పనిసరిగా నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావాలని, భోజన విరామ సమయంలో జీ.ఓ. 28 ప్రతులని దగ్ధం చేయాలని, సాయంత్రం నాలుగు గంటలకు అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కు దగ్గర లోని జయ శంకర్ విగ్రహం దగ్గర 28 ప్రతులని దగ్ధం చేసే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తీర్మానించారు. తెలంగాణ ఏర్పడిన నాడు ఉన్న సీపీయస్ ఉద్యోగులు లక్ష పదిహేడు వేల మందికి ఒక్క ప్రభుత్వ ఉత్తర్వుతో అందరి నోట్లో మట్టి కొట్టారని, గత ప్రభుత్వం సీపీయస్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న రోజుకు నిరసనగా ఆగస్టు 23ని ఉద్యో గుల పాలిట చీకటి రోజుగా భావించి బ్లాక్ డే జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు మ్యాన పవన్ కుమార్,సర్వ సతీశ్,గొల్లపల్లి మహేష్ గౌడ్, బోగ శ్రీనివాస్, జనార్ధన్, వీరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్, మాచర్ల మహేష్, సిర్ర శ్రీనివాస్, రాజేశం, శంకర్, రవి,రాము తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్య జగిత్యాల



జగిత్యాల జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ tgbestudycircle.cgg.gov.inలో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకొవాలన్నారు. హైదరాబాదులోని కుషాయిగూడలో ఎలీ హోప్ టెక్నికల్ స్కిల్స్ అకాడమీ ఆధ్వర్యంలో 100 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత అకాడమీ వారే ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4 వేల చొప్పున భృతిని సంస్థ అందిస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## శివాజీ విగ్రహోపర్పాటుకు భూమి పూజ

సూర్య- కోరుట్ల



కోరుట్ల భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటులో భాగంగా శివాజీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. గత నెల రోజులుగా కోరుట్ల కల్లూరు రోడ్ జక్షన్ వద్ద హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .అలాగే బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్థానిక మున్సిపల్ కమిషనర్ ఈ విషయం గురించి కౌన్సిల్ లో నిర్ణయం కోసం తెలియజేస్తాను అని తెలిపగ బుధవారం రాత్రి సమయం లో పనులు ప్రారంభించడం జరిగింది. భజరంగ్ దళ్ కార్యకర్తలు జక్షన్ వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ గురువారం అన్ని హిందూ సంఘాలనాయకులతో కలిసి శివాజీ విగ్రహ స్థాపన పూజ కార్యక్రమం నిర్వహించారు.

## పాస్ట్ ఫుడ్ సెంటర్ ల నిర్వాహకులు శుభ్రత పాటించాలి

### -మున్సిపల్ కమిషనర్ మోహన్

సూర్య మెట్‌పల్లి:-



పాస్ట్ ఫుడ్ సెంటర్, హోటల్ ల నిర్వాహకులు శుభ్రత, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. గురువారం ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆద్వర్యంలో సిబ్బంది పలు హోటళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్ లను స్వాధీనం చేసుకున్నారు. పలు హోటళ్ళ యజమానులకు జరిమానా విధించారు. హోటళ్లలో మినరల్ వాటర్ వాడాలని కిచెన్ రూమ్, వంట పాత్రలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ తిను బండారాలు అమ్మే తోపుడు బండ్ల వాళ్ళు శుభ్రత పాటించాలని ఆహార పదార్థాల పై కీటకాలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అంతకు ముందు మున్సిపల్ కమిషనర్ పలు వార్డులలో పారిశుధ్య పనులను పరిశీలించారు. రోడ్లపై ఆటోలు నిలుపుతూ, ఇతర వ్యాపారాలు చేస్తూ. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వారితో మాట్లాడి రోడ్లపై నిలిపిన ఆటోలు, తోపుడు బండ్ల ను తొలగింపజేశారు. ఆయన వెంట ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మారు విష్ణు వర్ధన్ రెడ్డి, జవాన్ లు ముజీబ్, నిజాం,అశోక్ లు ఉన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

సూర్య జగిత్యాల



మెగాస్టార్ చిరంజీవి ఫాన్స్ అసోసి యేషన్ జగిత్యాల ప్రజా సేవా సమితి అద్వర్యంలో పద్మ విభూషన్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు జగిత్యాల పట్టణంలోని కృష్ణ నగర్‌లో సుప్రీమ్ బ్రేక్ డాన్స్ స్టూడియో లో మెగా అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో జగిత్యాల జిల్లా చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ ప్రజా సేవా సమితి ఫౌండర్, అధ్యక్షులు ఎండీ పాషా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగుల శ్యామ్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రటరీ పులి నాగరాజు గౌడ్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ వొడ్నాల రాజేష్(డాన్స్ మాస్టర్, సుప్రీమ్ బ్రేక్ డాన్స్ స్టూడియో ), డైరెక్టర్ కస్తూరి వెంకట రమణ, అలిశెట్టి అర్జున్, ఉదయ్, సాయి, వెంకటేష్, ప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై సలహాలను అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- నిపుణులు అందించిన ప్రతి సలహాను సిసిఎల్ఏకు నివేదిస్తాం**

**- నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై చర్చ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతనతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు నిపుణులతో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకు రావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ వివరించారు. ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్వోఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్వోఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని



కలెక్టర్ తెలిపారు.నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ( రిటైర్డ్ & సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2,3 రోజులలో కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏకు అందజేస్తామని కలెక్టర్ అన్నారు.చర్చ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సుదర్శన్, శంకరయ్య, న్యాయవాదులు శశి భూషణ్ సాయిల్ రెడ్డి , టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాధా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పొజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని అన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్ నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై పలు సూచనలు చేశారు. 1971 సంవత్సరంలో ఆర్వోఆర్ చట్టం తెస్తే 1989 లో రూల్స్ అందించారని, 2020 ఆర్వోఆర్ చట్టానికి ఇప్పటివరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్వోఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు.ఈ చర్చ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, తహసిల్దార్లు, నిపుణులు, న్యాయవాదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మోసం

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్**

**సూర్య మంథని**

దేవుళ్లపై ఒట్టేసి ఆగస్టు 15లోగా రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను, ప్రజలను, ఆ దేవుళ్లను మోసం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మంథని ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు.



అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంతో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం అని, మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళణ చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నీచమైన పాలన కొనసాగుతోందని, తాము ఇక్కడ ధర్నా చేస్తుంటే సమయం లేదంటూ సీఐ ఆంక్షలు పెడుతున్నాడని, పోలీసుల బెదిరింపులు, కేసులకు భయపడేది లేదన్నారు. పోలీసులకు చిత్తశుద్ది ఉంటే ఆనాడు మానీఫెస్టో హామీలు ఇచ్చి మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యేలపై చీటింగ్ కేసు పెట్టాలని, రాజ్యాంగాన్ని అవమానపర్చిన ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిన వారిపై కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనాడు పోచారం శ్రీనివాసరెడ్డికి కేబినెట్ హోదా ఇవ్వడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ రంగాన్ని ఎలా అణిచివేయాలనే కుట్రలో బాగంగా వ్యవసాయ సలహాదారుగా కేబినెట్ హోదా ఇస్తున్నారని ఆయన విమర్శించారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏ గోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, వేల్పుల గట్టయ్య, బత్తుల సత్యనారాయణ, మంథని లక్ష్మణ్, పోతుపెద్ది కిషన్ రెడ్డి, పెగడ శ్రీనివాస్, మాచిడి రాజు గౌడ్, కుంభం రాఘవరెడ్డి, యాదగిరిరావు, ఎం ఎస్ రెడ్డి, పోలు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

**-అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ విన్యాసాలను పరిశీలించిన సిఅండ్ఎండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కొలంబియా దేశం లో సెప్టెంబర్ 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో పాల్గొనే సింగరేణి జట్టు శిక్షణ మరియు విన్యాసాలను సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నాయక్ తిలకించారు. అనంతరం శిక్షణ పొందుతున్న సింగరేణి జట్టు విన్యాసాలను పరిశీలించి పోటీలలో పాల్గొనే జట్టు ప్రదర్శించిన ఫైర్ ఫైటింగ్, రోప్ రెస్క్యూ, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ అండ్ రికవరీ విభాగాల్లో తగు సూచనలు సలహాలు అందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ పొంది, పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సింగరేణి సంస్థ ప్రతిష్టని ఇనుమడింప చేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే.శ్రీనివాస్, ఏరియా జిఎం ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, జిఎం రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవరావు, బ్రి-గేడ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో అమ్మకు గుర్తు గా చెట్టు కార్యక్రమం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మకు గుర్తుగా చెట్టు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ బిసి హాస్టల్ (బాలికలు) యందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతరెడ్డి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మకు గుర్తుగా చెట్టు కార్యక్రమంలో విద్యార్థుల చేత మొక్కలు నాటడం చాల సంతోషంగా ఉందని అలాగే ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణ ంగా వస్తున్న జ్వరాల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే మన చుట్టుపక్కల ఇండ్లలో,పాత టైర్లు, వాడిపడేసిన కొబ్బరిబోండాలలో నీరు ఉన్నట్లయితే వాటిపై లార్వ ఏర్పడి దోమలు వృద్ధి చెందుతాయని అందువల్ల ఎక్కడ నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరాల పట్ల మున్సిపల్ కౌన్సిల్ కమిషనర్ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వార్డు కౌన్సిలర్ రెవెల్లి స్వామి, శివప్రసాద్, ఏఈ సతీష్, జూ అసిస్టెంట్లు రమాకాంత్, అనిల్ కుమార్,లక్ష్మీ నర్సయ్య, నర్సరీ ఇంచార్జ్ సదానందం, వార్డు ఇంచార్జ్ రాజు,మెప్మా ఆర్పీ మల్లేశ్వరి, వార్డెన్ లావణ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూజారి ఉదారత, పాఠశాలకు రూ.15 వేల సామగ్రి అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల స్వ గ్రామస్థులు, హైద్రాబాద్ చిలుకలగూడ కట్ట మైసమ్మ ఆలయ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమల చారి తన సొంత ఊరి మీద ఉన్న అభిమానంను చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహాయంగా, సహకారంగా రూ.15 వేల విలువచేసే వస్తువులను గురువారం అందజేశారు. శ్రద్ధతో చదివి మంచి ఉన్నత స్థానం లోకి రావాలని కాంక్షిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 400 నోట్ పుస్తకాలు, 340 పెన్నులు, ఆటవస్తువులు, 8 షటిల్ బ్యాట్ లు, 6 రింగులు, 6 స్కిప్పింగ్ రోప్‌లు, 6 షటిల్ కాకులు తన తండ్రి, సోదరుల జ్ఞాపకంగా అందజేశారు. ఈ సందర్భంగా తాము చదవడానికి వసతులు, పరిస్థితులు లేకుండా ఇబ్బంది పడ్డామని,స్వంత గ్రామం పై మమకారంతో తన కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థంగా పాఠశాలకు తన ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందన్నారు. తన శక్తిమేరకు సహాయ అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి. రమాదేవి, పుర ప్రముఖులు కొలిపాక సారయ్య, ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం,కే సత్యవతి, యం శంకర్, యం.రవి, కే.సతీష్. విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ లోని కస్తూర్బా స్కూల్ ను గురువారం మండల అధికారులు పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్,టాయిలెట్స్ ను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని సూచించారు. మెనూ ప్రకారం వండాలన్నారు. విద్యార్థుల్లో ఎవరికి అయిన జ్వర లక్షణాలు ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.శైలజా రాణి, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్, పంచాయతీ కార్యదర్శి,ఏ.ఎన్. ఎం.మన్నాల రాణి పాల్గొన్నారు.



# అఖిల భారత యాదవ మహాసభ యువత కార్యవర్గం

**సూర్య-పెద్దపల్లి టౌన్**

అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా, నియోజకవర్గ, మండల, స్థాయి కమిటీలను ఎన్నిక చేసినట్లు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ తెలిపారు. యువత జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షునిగా చిట్టవెన వినీత్ యాదవ్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నర్ల సాయి కృష్ణ యాదవ్, పెద్దపల్లి మండలం యూత్ అధ్యక్షుడిగా భక్తుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా రేచవేన సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చెలుకల వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షునిగా వేల్పుల చంద్ర కుమార్ యాదవులను నియామకం చేసినట్లు సాగర్ తెలిపారు. రానున్న రోజుల్లో సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానుక శ్రీనివాస్, నల్ల శ్రీకాంత్, అజయ్, అశోక్, తిరుమలేష్, అనిల్, కళ్యాణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ

**-తప్పు చేసిన నేరస్తులకు కచ్చితంగా శిక్ష పడేలా చూడాలి -నాన్ బెయిలబుల్ వారెంట్ లకు త్రీ లేయర్ విధానాన్ని పాటించండి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**2 సూర్య-గోదావరిఖని:**
రామగుండం పోలీస్ పరిధి మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు వాహనాల పనితీరు, వాటి నిర్వహణ ఏ విధంగా ఉందో ఆ వాహనాల డ్రైవర్లను, ఇంచార్జ్ లను ఇక్కడి పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గురువారం ఇక్కడి కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో వాహనాల పరిశీలన అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ వాహనాలు నిరంతరం ప్రజాసేవకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా సాఫీగా సేవలు అందించే విధంగా ఉండాలని అన్నారు. వాహనాల నిర్వహణ, లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు సూచించారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వాహనాలు మంచి కండిషన్ లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు వాహనాల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆ తదుపరి బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ, పోలీస్ స్టేషన్ ల ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, గ్రేవ్ అండర్ ఇన్వెస్టిగేషన్ లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టం క్రింద నమోదైన కేసులు, పెండింగ్ కేసులపై పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో తప్పు చేసిన నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని చెప్పారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలని, ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని చెప్పుకొచ్చారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే సామాన్య ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదు పై పోలీస్ స్టేషన్ అధికారి స్పందించి, చట్ట పరిధిలో ప్రజలకు సేవలు అందించాలని, ప్రజావాణి, ఇతర పద్ధతుల



ద్వారా వచ్చే ఫిర్యాదుల పై త్వరితగతిన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని మరో మారు తెలిపారు. త్రీ లేయర్ పద్ధతి ద్వారా నాన్ బెయిలబుల్ వారెంట్ లను ఎగ్జిక్యూట్ చేయాలని, మొదట కమీషనరేట్ పరిధిలో, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్ లుగా విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పాన్ షాప్స్, కిరాణం షాప్స్, స్కూల్స్, కాలేజీ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి, అట్టి వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు , బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐ లు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# షరతులు లేని రుణమాఫీ కై రోడ్డెక్కిన బిఆర్ఎస్ నేతలు

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**సూర్య, హుజురాబాద్**
రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హామీలకు విరుద్ధంగా కొద్దిమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా షరతులు లేని రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ నేతలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. గురువారం హుజురాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీసులు ధర్నా కొనసాగిస్తున్న వారిని వ్యాన్ ఎక్కించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పి కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. హరీష్ రావు 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తేనే రాజీనామా చేస్తానని చెప్పారని, దానిని గమనించాలని అన్నారు. రైతుల రుణమాఫీ



విషయంలో 100 శాతం రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్ లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. రైతు రుణమాఫీ 46 శాతం మంది రైతులకు మాత్రమే చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల, కేసిరెడ్డి లావణ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రమేష్, కుమారస్వామి, ముత్యం రాజు, సోషల్ మీడియా నాయకురాలు పావని గౌడ్, నాయకులు గందే శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ రావు, ఐలయ్య, సారయ్య, సదానందం గౌడ్, దరుగుల రాకేష్, తొగరు శివకృష్ణ, దిల్ శ్రీనివాస్, నిమ్మ రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరుబాట

**- ధర్నాలో దద్దరిల్లిన ఎల్లారెడ్డిపేట**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**
ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని భరాసా ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రైతు ధర్నా నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి శిరాభిషేకం చేసి ధర్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రుణమాఫీలో కొర్రీలు విధించిందని రైతులు మండిపడ్డారు. పోలీస్ కేసులకు బెదిరేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ ధర్నాలో మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నమిలికొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జబ్బర్, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళి గౌడ్, సీనియర్ నాయకులు పందిర్ల పరశురాములు, మీసం



రాజం, బంధారపు బాల్ రెడ్డి , ఎడ్ల లక్ష్మణ్, నాగరాజు, అజ్జు, గుండాడి వెంకట్ రెడ్డి, నాగుల ప్రదీప్ గౌడ్, కోడిమోజు దేవేందర్, పిల్లి కిషన్, గంద్రమేని సుధాకర్ రావు, ఎనగందుల అనసూయ నర్సింలు, జంగిడి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## 9 డివిజన్ బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నేతలు

**సూర్య కరీంనగర్ టౌన్**
కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ లో జరిగిన బంజారా తీజ్ ఉత్సవాల్లో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బంజారా తీజ్ ఉత్సవాలు జరుపుకుంటున్న సోదర సోదరీమణులందరికీ బిజెపి పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపులేటి శివానందం, మాసం గణేష్, కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, తనకు సాయి కృష్ణ , అనిల్ నాయక్ 9వ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోని దర్నాలో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
నరేంద్ర మోడీకి ఆదానితో గల ఆర్థిక సంభందాలు మరియు ఆదాని అక్రమ సంపాదన పై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసిసి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జరిగిన దర్నాలో




భాగంగా హైదరాబాద్ లోని ఈడి ఆఫీసు ముందు టిపిసిసి చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
విజిబుల్ పోలీస్ లో భాగంగా కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిసాన్ నగర్ లో ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి తాత్కాలిక గుడిసెలు నిర్మించుకుని ఉంటున్న వారి ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారి వివరాలు



సేకరించామని , వారిని పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ త్రి టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్ తో బస్సును నిలిపి వేసిన డ్రైవర్

**సూర్య, హుజురాబాద్**
ఓవర్ లోడుతో బస్సును నడపలేనని, ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎలా అని అంటూ ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సును నడపలేనని, రోడ్డుపై బస్సు ఆపిన సంఘటన



హుజురాబాద్ లో జరిగింది. గురువారం జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హుజురాబాద్ కు వచ్చింది. పరిమితికి మించి బస్సులో ప్రయాణికులు ఉండడం, ఫుట్ పాత్ పై కూడా ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో సైడ్ మిర్రర్ కనబడడం లేదని, బస్సు నడపాలంటే ఆ మిర్రర్ అవసరం, కొంత మంది బస్సు దిగాలని డ్రైవర్ ఎంత చెప్పినా ప్రయాణికులు వినకపోవడంతో నేను బస్సునే నడపను అని బస్సు ఆపివేశాడు. రోడ్డుపై బస్ ఆగడంతో ఏం జరిగిందని పలువురు ఆరా తీయగా.... అధిక లోడు ఉండడం వల్ల బస్సు ఎలా నడపాలని డ్రైవర్ చెప్పడంతో పలువురు ప్రయాణికులకు నచ్చచెప్పి కొంతమంది ప్రయాణికులను దించి వేయడంతో బస్సు వరంగల్ కు వెళ్ళింది.

## జర్నలిస్టుల నివేషణ స్థలాల సమస్య పరిష్కరించాలని సిఎం కు లేఖ

**సూర్య, హుజురాబాద్**
హుజురాబాద్ నియోజక వర్గంలో పనిచే స్తున్న హు జురాబాద్ మండల జర్నలి స్టులకు కేటాయించిన




నివేషణ స్థలంలో కొన్ని రకాల ఇబ్బందులు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలంటూ సమస్యలతో కూడిన వినతి పత్ర లేఖను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పోస్టల్ కార్యాలయంలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా కో - కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణలు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జర్నలిస్టు వృత్తిని కొనసాగిస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కలెక్టర్ ఆదేశాలతో పట్టాలు వచ్చాయని, అందులో నిర్మాణాలు కూడా పూర్తి చేశామని దానిపై పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి ఈవన్సీ ఇవ్వాలని కోరుతూ లేక పంపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు చిలుకమారి సత్యరాజ్, కేదాసి శ్రీధర్, సమ్మెట సతీష్, పబ్బ తిరుపతి, గోపగోని మహేష్, ఎడ్ల కుమార్, మహ్మద్ అబ్దుల్ ఫహీం పాల్గొన్నారు.

## శిక్షల శాతం పెంచేలా కేసుల విచారణ చేపట్టాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా కేసుల విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి కోర్టులలో నిందుతులకు శిక్షలు పడేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు.ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలని సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేర చరిత్ర రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో విలేజ్ పోలీస్ అధికారిది కీలక పాత్ర అన్న ఎస్పీ, గ్రామ స్థాయిలో విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. సకాలంలో



సమాచారం అందితే శాంతి భద్రతల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.గ్రామాల్లో, మండల కేంద్రాల్లో,పట్టణ కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లెక్సీలు ఏర్పాటు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పండగలు, జాతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీ.జే ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, నిబంధనలకు విరుద్ధంగా డి.జే ఉపయోగించినట్లు తెలితే కేసులు నమోదు చేసి డి.జే లు సీజ్ చేయాలని ఆదేశించారు.వివిధ కారణాలతో రోడ్ల మీదకు వచ్చి రాస్తారోకో,ధర్నాల పేరుతో ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా,గుడుంబా,అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ ఇలా పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా,నెంబర్ ప్లేట్ లేకుండా,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ లతోపాటు నిబంధనలకు విరుద్ధంగా సైరెన్ ఉపయోగించే వాహనాలపై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ ,సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, పాల్గొన్నారు.




## బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న గుజ్జె నవీన్ కుమార్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ గుజ్జ నవీన్ కుమార్ బెస్ట్ ఫోటోగ్రాఫర్గా అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాకు చెందిన జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో నవీన్ కుమార్ బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా ఎన్నికయ్యారు.ఈనెల 22,గురువారం నిజామాబాద్ పట్టణంలోని తేనె సాయిబాబా మందిరంలో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు చేతుల మీదుగా బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డును నవీన్ కుమార్ కు ప్రధానం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేవతి ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న గుజ్జె నవీన్ కుమార్ ఇప్పటికే పలు జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో అతి పెద్దదైన రేవతి కిడ్స్ స్టూడియో ఏర్పాటుచేసి సేవలందిస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ వెడ్డింగ్, పిక్టోరియల్, కాండిడ్,వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీలో తన ప్రతిభను చాటుకున్న నవీన్ కుమార్ పలు సంస్థల నుండి సన్మానాలు,సత్కారాలు అందుకున్నారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ మ్యాగజైన్లలో నవీన్ కుమార్ తీసిన ఫోటోలు ప్రచురితమయ్యాయి. గురువారం జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నరేష్ బాబు ఎన్ .పీ.డి.సీ.ఎల్ ఎస్.ఇ. ఆర్.రవీందర్, ఎన్ .పీ.డీ.సీ.ఎల్ .డి.ఇ./డి.పి.ఇ. ఎం ప్రభాకర్ రావు,నిజామాబాద్ తాసిల్దార్ ఎస్ నాగార్జున తోపాటు ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు. బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న నవీన్ కుమార్ ను సిరిసిల్ల జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రకాష్,శ్రీపతి రమేష్ ,మెరుగు సంతోష్ అడ్డగట్ల ప్రశాంత్, బంక శంకర్ పలువురు మిత్రులు అభినందించారు.

## పాఠశాలలోని పెండింగ్ పనులను వారంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య బోయినపల్లి..**



రాజన్న సిరిసిల్ల జిల్లా సందీప్ కుమార్ ఝ బోయినిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం బోయినపల్లి పాఠశాలను సందర్శించగా విద్యార్థులు పాఠశాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి త్వర తగిన పనులు పూర్తి చేయాలని తెలపడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం బోయినపల్లి పాఠశాల ఆవరణ పరిశీలించి ఆవరణలోని ఫ్లోరింగ్,కిచెన్ షేడ్ , ఇతర పెండింగ్ పనులు వారములోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం స్తంబంపల్లి గంజివాగును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో కలెక్టర్ ఐదు లక్షల నిధులు మంజూరు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ జడ్.పి. సి.ఇ.ఓ యస్. వినోద్, యం.పి.డి ఓ బీమా జయశీల , జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎ.పి.ఓ సబితా,గ్రామ కార్యదర్శి సరితలు ఉన్నారు.

## ఎగువ మానేరుకు జలకళ

**- 19 ఫీట్లకు చేరిన నీటిమట్టం**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు జలకళను సంతరించుకుంతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుకు జీవనాధారమైన కూడ వెల్లి పాల్వంచ వాగుల ద్వారా జలాశయంలోకి నీరు వచ్చి చేరుతుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 31ఫిట్లు కాగా. గురువారం నాటికి 19 ఫీట్లకు చేరింది. దాదాపు డెడ్ స్టోరేజ్ లో ఉన్న నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో ఆయకట్టు రైతుల ఆశలు చిగురించాయి. ఈ వరద ఇలాగే కొనసాగితే తొందరలోనే ప్రాజెక్టు నిండుతుందని పంటలకు డోకా లేదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా కోత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 155 వ జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గ్రామ రెడ్డి సంఘం భవనంలో కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 155 వ జన్మదిన వేడుకలు రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా రెడ్డి సంఘ ప్రచార కార్యదర్శి ఎడమల హనుమంత రెడ్డి ,మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి,ఫ్రెండ్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎడమల శ్రీధ ర్ రెడ్డి,తంగళ్ళపల్లి గ్రామ రెడ్డి సంఘ ప్రధాన కార్యదర్శి సందిరి సంజీ వ రెడ్డి,సహాయ కార్యదర్శి ఆసాని బాల్ లింగారెడ్డి,కోశాధికారి దోర్నాల జయ రామ్ రెడ్డి,ఎడమల ప్రతాప రెడ్డి,ఆసాని భాస్కర్ రెడ్డి,దోర్నాల చొక్కారెడ్డి, సందిరి వెంకట్ రెడ్డి,ఎడమల ప్రతాప రెడ్డి,కడారి శ్రీనివాసరెడ్డిపాల్గొన్నారు.

## అన్యక్రాంతం అవుతున్న వక్ఫ్ భూములను పరిరక్షిస్తాం

**-వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్ గురువారం హైదరాబాదులోని రాష్ట్ర వక్ఫ్బోర్డ్ కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ఇటీవలే వేములవాడ పట్టణ ముస్లిం కమిటీకి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా గెలుపొందిన మొహమ్మద్ అక్రమ్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని వక్ఫ్ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని, తమ దృష్టికి వచ్చిందని వక్ఫ్ భూములను సర్వే చేయించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై జిల్లా కలెక్టర్ తో చర్చించి రిజిస్ట్రేషన్ లను రద్దు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బషీర్ భాయ్, కలీం పాషా, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చలో కలెక్టరేట్ విజయం వంతం

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆఫ్ ఇండియా సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అని నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తేవేయాలని కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దళితులను విభజించి పాలించాలని బిజెపి పార్టీకి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని స్థానిక ఎన్నికల్లో ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టేకుమల్ల బాలయ్య గాదం శంకర్ తోడేటి సుదర్శన్ జీడి రమేష్ జిడీ అనంతరాములు దాసరి యాదగిరి మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం భవనంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాన్ని రైతులందరూ వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా అనేక రకాల దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలు తీసుకొని, తిరిగి చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. రాష్ట్రంలో సహకార సంఘాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకార జిల్లా కేంద్ర బ్యాంకు నిధులను వాడుకొని జిల్లాలోని అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగేటి సత్తయ్య, డైరెక్టర్ వెంకట్ నర్సింహారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

**-జిల్లాలో మొత్తం అర్జీలు 42,941**

**-రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల అవగాహన, శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వాటిని ఏ విధానంలో పూర్తి చేయడం, యాప్ లో వివరాల నమోదు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని



ఆయా గ్రామాల నుంచి మొత్తం కలిపి 42,941 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తుల స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి, యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు.సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో బృందాలు పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేయాలని వివరించారు. రెగ్యులర్ చేసే భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు,



హెరిటేజ్ బిల్డింగ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల భూముల వివరాలు అందరి వద్ద సమాచారం ఉండాలని స్పష్టం చేశారు. నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు గురి కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ డీటీసీపీఓ అన్సారీ, రూరల్ నోడల్ ఆఫీసర్, పీటీడీఏ సీపీఓ రాజ్ కుమార్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీ బేగ్, రెవెన్యూ అధికారులు, ఎం.పి. ఓ.లు, ఇరిగేషన్ ఏ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## బాల సదనం బాలికను దత్తత ఇచ్చిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బాల సదనం నుండి 10 సంవత్సరాల పాపను దత్తత తీసుకున్న కరీంనగర్ జిల్లాకు చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, పి.ఓ తిరుపతి శిశు గృహ మేనేజర్ తేజస్వి,కవిత,రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి నాణ్యతతో కూడిన విద్యా బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థికి నాణ్యతతో కూడిన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్దపల్లి మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని అన్నారు.పాఠశాల సముదాయంలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ గా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ తనిఖీ చేసి, అక్కడ ఉపాధ్యాయులకు



అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, బోధనలోనే వినూత్న పద్ధతులు, టీఎల్ఎం ల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాలలో ఉపాధ్యాయులకు విద్య బోధన పై ప్రత్యేక శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు.పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున ప్రయాణం...



రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయమేస్తుంది. పరిమితికి మించిన లోడుతో వాహనాలు రోడ్డుపై వెళ్లడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం అవుతుంది. తిమ్మాపూర్ మండలం గుండ్లపల్లి టోల్గేట్ వద్ద అధిగలోడుతో ప్రయాణిస్తున్న వాహనం సూర్య ఫోటోగ్రాఫర్ కెమరాకు చిక్కింది.

**మాటూరి రంజిత్**
**సూర్య ఫోటోగ్రాఫర్**

# ప్రమాదకరంగా కల్వర్టు..

**- కల్వర్టుపై భారీ గుంతలు. - వాహనదారులకు ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సమీపాన ముస్తాబాద్– కామారెడ్డి ప్రధాన రహదారి కాళేశ్వరం కెనాల్ పై నిర్మించిన కల్వర్టు పై భారీ గుంతలు ఏర్పడి ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టు నిర్మాణం సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో నీరు నిలిచి ప్రయాణికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టుపై భారీ గుంతలు ఏర్పడటంతో ఆ నీటిలో గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు





అదుపుతప్పి పడి గాయాల పాలవుతున్నారు.రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు.

**- గాయాల పాలైన జంట**

నాలుగు రోజుల క్రితం కోలమద్ది గ్రామానికి చెందిన ఓ జంట రాఖీ పండగ కోసం కామారెడ్డి జిల్లా వెల్పుగొండ గ్రామానికి తమ్ముడికి రాఖీ కట్టడానికి వెళ్తుండగా కల్వర్టుపై ఏర్పడ్డ గుంతలు కానరాక బైక్ పై నుండి పడిపోయారు. దీంతో ఆ జంటకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు.ప్రతిరోజు ఎవరో ఒకరు ఆ గుంతలు కానరాక పడి గాయాల పాలవుతున్నామని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు ఏర్పడిన గుంతలు పూడ్చి వేయించాలని వాహనదారులు కోరుతున్నారు.


# విలేకరులు కావలెను

**జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను**

**పెద్దపల్లి**

◆ రామగుండం ◆ ధర్మారం ◆ పాలకుర్తి ◆ అంతర్గాం

**సిరిసిల్ల**

◆ వేములవాడ టౌన్ ◆ వీర్నపల్లి

◆ వేములవాడ రూరల్ ◆ ఇల్లంతకుంట

**కరీంనగర్**

◆ శంకరపట్నం ◆ గంగాధర ◆ రామడుగు

**జగిత్యాల**

◆ జగిత్యాల టౌన్ ◆ జగిత్యాల అర్బన్ ◆ జగిత్యాల రూరల్

◆ సారంగాపూర్ ◆ మెట్‌పల్లి రూరల్ ◆ వెల్గటూర్ ◆ పెగడపల్లి

**అర్హతలు:** 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

# రైతు రుణమాఫీ పెద్ద మోసం....

## - బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య

**సూర్య చిగురు మామిడి...**

మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు,పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్నా,బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు సూచన మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు మేరకు ఈరోజు ముల్కనూరు గ్రామంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ రైతు రుణమాఫీ అనేది పెద్ద మోసమని కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది నలభై వేల కోట్లు,ఎస్ ఎస్ ఎల్ బీ సి లో చెప్పింది నలభై తొమ్మిది వేల ఐదు వందల కోట్లు,కేబినెట్ లో చెప్పింది ముప్పైఒక్క వేల కోట్లు,బడ్జెట్ లో చెప్పింది ఇరవై ఆరు వేల కోట్లు,మొన్న ప్రకటించింది పదిహేడు వేల తొమ్మిది వందల కోట్లు,ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం ఏడు వేల ఐదు వందల కోట్లు



మాత్రమే అని మిగతా రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.రాష్ట్రంలో 40% మంది రైతన్నలకు కూడా రుణమాఫీ అందలేదని, ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెప్తుంటే... మంత్రులు మనిషికోమాట చెప్తూ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నారని వారన్నారు. మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు., తెలంగాణ రైతంగాం పక్షాన భారత రాష్ట్ర సమితి ఉంటుందని పోరాటాలు చేయడం బీఆర్ఎస్ కి కొత్త కాదని, పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్**

తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద దెబ్బకొట్టడమే అని అన్నారు.అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జంగా రమణారెడ్డి,రైతు బందు సమితి మండల మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి,రైతు బందు సమితి మాజీ జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య,మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీళ్ల వెంకటేశం, వెంకట నర్సింహా రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సిరాజ్ పాషా, బిళ్ళ వెంకట్ రెడ్డి,సంపత్ రెడ్డి,తిరుపతి రెడ్డి, మల్లేశం,జనార్ధన్ రెడ్డి, నాయకులు దుడ్డెల లక్ష్మినారాయణ,పెసరి రాజేశం,ముక్కెర సదానందం, సర్వర్ పాషా,సందీప్ రెడ్డి, మహంకాళి కొమురయ్య, రవీందర్,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

### -మాజీ ఎంపీ : బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య - మానకొండూర్ :**

రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మానకొండూర్ మండల కేంద్రంలో రైతు నిరసన దీక్ష కార్యక్రమం మానకొండూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దీక్షలో ప్లకార్డులతో బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ రుణమాఫీకి ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలని, రుణం తీసుకున్న రైతులు అందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. షరతులు విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేస్తామని హెచ్చరించారు. రుణం తీసుకునేటప్పుడు లేని రేషన్ కార్డు నిబంధన ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. పట్టాదారు పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగా రుణమాఫీ చేయాలని, అమలు చేసే దాకా అయ్యే వడ్డీని కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ నిరుపేద రైతు అయినటువంటి తెల్ల రేషన్ కార్డు ఉన్న మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కుటుంబానికి 9 లక్షల రుణమాఫీ అయిందని వ్యంగంగా మాట్లాడారు. మానకొండూర్ మండలానికి చెందిన నిరుపేద రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదని బ్యాంకు మేనేజర్లు తెల్ల రేషన్ కార్డు తెస్తేనే రుణమాఫీ చేస్తామని కొర్రీలు పెడుతున్నారని రసమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, మాజీ జడ్పీటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరు మీద నాటుదాం ఒక చెట్టు

**సూర్య చిగురు మామిడి...**

చిగురుమామిడి మండలము లోని వనమహోత్సవం సైట్ వద్ద గురువారం "నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్తు చిగురుమామిడి ప్రత్యేక అధికారి శ్రీ పి. శ్రీనివాస్, తహసిల్దార్ రమేష్ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యం. డి. ఖాజామోయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ ఏ.పి.ఓ., పంచాయతీ కార్యదర్శి, సాంకేతిక సహాయకవులు. క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో క్రాస్ రోడ్ వద్ద గురువారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలను నిర్వహించి నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ తెలిపారు. ఈ సంద ర్భంగా వాహనాలను ఆపి వాహన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని 40 వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

**అన్ని పత్రాలు కలిగి ఉండాలి.....**

వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని, అంతేకాకుండా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను కలిగి ఉండాలని సిఐ తిరుమల్ అన్నారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను రోడ్డుపైకి తీసుకొని రాకూడదని, దానివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఇవ్వడానికి వీలుపడదని, ప్రమాదం చేసిన వ్యక్తి ఎవరో తెలియకుండా అవుతుందని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే అందరికి మంచిదని ఆయన అన్నారు.

## క్రీడాకారులకు ఆహ్వానం

### - ఎస్జీఎఫ్ కార్యదర్శి సారయ్య

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే క్రీడాకారులకు మండల స్థాయి క్రీడల్లో పాల్గొనడానికి ఆహ్వానం పలుకుతున్నట్లు హుజురాబాద్ మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి పిడి సొల్లు సారయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29, 30, 31వ తేదీలలో హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పాఠశాల నుండి జనన ధ్రువీకరణ పత్రము, విద్య అర్హత, ఆధార్ కార్డు జిరాక్స్ లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా పేర్లను పంపాలని ఆయన కోరారు. ఈ క్రీడలు 14, 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రైతులను కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**సూర్య ముస్తాబాద్**



రైతులకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని ముస్తాబాద్ మండలములోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహము వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున దార్న కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు శరత్ రావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులకు మోసం చేస్తున్న ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. యావత్తు దేశములో తెలంగాణ వ్యవసాయంపై ఆధారపడి జీవించే రాష్ట్రం రైతులను మోసము చేసి డిసెంబర్ 9 నాడు బ్యాంక్ లో వెళ్ళి రెండు లక్షల రుణమాఫీ తెచ్చుకోండి అని చెప్పిన రేవంత్ రెడ్డి రైతు బంధు ఎటు పాయె, రైతు భీమా ఎటు పాయె ,రైతు భరోసా ఎటు పాయె అంటూ రైతులను మోసము చేస్తూ,రైతులకు కన్నీరు పెట్టిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఎద్దు ఏడ్చిన ఏవుసం,రైతు ఏడ్చిన రాజ్యము బాగుపడ్డట్టు చరిత్రలో లేదు,రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పడం కాదు,ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు 2లక్షల రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోరుతున్నాము.లేని యెడల ప్రతి రైతుకి రుణమాఫీ అయ్యేంతవరకు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును వెనక్కి తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మాదిగల ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు సిరిసిల్లలో చలో కలెక్టరేట్ కార్య క్రమం చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మాలలంతా ర్యాలీగా రగుడు చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు తరలివచ్చారు అనంతరం కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని సుప్రీంకోర్టు పరిధిలో లేకపోయినా బిజెపి పార్టీ రాజ్యాంగం 341 ఆర్టికల్ లో పార్లమెంటులో ఒకట్ల మూడవ వంతు మెజార్టీ ఉంటేనే కుల విభజన జరగాలని ఉండగా సుప్రీంకోర్టు ద్వారా అమలు చేయించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు అప్పిలుకుపోయి సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే విడుదలవారీగా మాలలంతా ఐక్యమై ఉద్యమిస్తామని రాగుల రాములు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్లు వంకాయల భూమన్న,తుంగ శివరాయం,జంగం అంజన్న, రాకేష్,కొంపల్లి నరసన్న,కోప్ప క్రిష్టయ్య, రెడ్డిమల్ల సత్యనారాయణ, సిరిగిరి రమేష్, బాలయ్య,లింగం రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి...చిరు సత్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కట్కూరి శంకరయ్యను బుధవారం రాత్రి ఘనంగా సన్మానిం చారు. గత రెండు రోజుల క్రితం ఈయనకు పన్నూరు క్రాస్ రోడ్ లో రూ.80 వేల విలువచేసే ఒక బంగారు ఆభరణం దొరికింది. ఈ ఆభరణం పోగొట్టుకున్న ఎన్.సి క్వార్టర్ కు చెందిన అడ్రియాల ఇంజనీర్ సత్యనారాయణ తమ వస్తువు శంకరయ్య వద్ద ఉందని తెలుసుకుని వెళ్ళాడు. వెంటనే శంకరయ్య ఈ బంగారు వస్తువు వారికి ఇచ్చేసాడు. దానికి కృతజ్ఞతగా నిజాయితీతో ఉన్న శంకరయ్యను ఇంజనీర్ సత్యనారాయణ సన్మానించి, రూ.5 వేల నగదు,పండ్లు అందించారు. ఇంత నిజాయితీగా ఉన్న శంకరయ్య ను పలువురు అభినందించారు.

## ఓసీపీ-2 భారీ ప్రమాదం పై డీ.డీ.ఎం.ఎస్ విచారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి అర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 భారీ ప్రమాదం పై గురువారం హైదరాబాద్ నుంచి వచ్చిన డీ.డీ.ఎం.ఎస్(మైనింగ్) బానోత్.వెంకన్న విచారణ చేపట్టారు. గత నెల 16 వ తేదీన జరిగిన ప్రమాదంలో ఫిట్టర్ ఉప్పుల వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ గాదం.విద్యాసాగర్ మృతి చెందిన విషయం విధితమే. ఈ సంఘటనలో ఇప్పటికే ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ ను, షిఫ్ట్ ఇంచార్జ్ నారాయణ ను యజమాన్యం బదిలీ చేసింది. ఇక ఈ సంఘటన నుండి బయటపడి, ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు కార్మికులు ముధం సమ్మయ్య, ఎర్ర శ్రీనివాస్ రాజులతో పాటు పలువురిని ఆయన విచారణ చేస్తున్నారు.

# పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**- ఉపాధి హామీ రికార్డులను కట్టుదిట్టంగా నిర్వహించాలి.- మొక్కల సంరక్షణకు వాచర్స్ ను నియమించాలి.**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

వనమహోత్సవం కార్యక్రమం క్రింద గ్రామాలలో నాటిన మొక్కల సంరక్షణకు వాచర్స్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ ఎంపిడిఓ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, తదితర అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్యం, వన మహోత్సవం కార్యక్రమం, త్రాగునీటి సరఫరా తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలని, గ్రామాల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో



పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండటానికి వీలులేదని, అవసరమైన చోట వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద 100% మొక్కల నాటే లక్ష్యం పూర్తయిందని తెలుసుకున్న కలెక్టర్ వాటి సంరక్షణకు వాచర్స్ ను నియమించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించాలని , తడి చెత్తతో తప్పనిసరిగా వర్మి కాంపోస్ట్ రూపొందించాలని, జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలతో కూడిన ఏడు రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ లోని ఎస్సీ ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ పంచాయతీ కార్యదర్శుల ద్వారా వసతి గృహాల్లో పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఎంపీడీవోను ఆదేశించారు . కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో రామ్మోహన చారి , తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఏవో నాగార్జున, ఎంపీఓ సుదాటి గోవర్ధన్, ఏపీవో మంజుల, సిసి లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకిత భావం జీఎం కు ప్రశంస

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందనలు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నెల 15వ తేదీన ఆయనకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రశంసా పత్రంను కలెక్టర్ అందజేశారు. సింగరేణి సంస్థలో బొగ్గు తీయడమే కాకుండా, భూసేకరణలో తన వంతు పాత్ర వహిస్తున్నందుకు ఆయనను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.

## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి

**-దాతలకు ఘనంగా నివాళులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అపోహాలు వీడి మరణానంతరం నేత్ర, అవయవ, దేహ దానం చేయడానికి ముందుకు రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కలవచర్ల,రాజాపూర్ గ్రామంలో నేత్ర దాత కూర సతీష్ సంస్మరణ సభ, వారి స్వగృహం వద్ద సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర దాత సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. లింగమూర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి మాట్లాడారు. దుఃఖంలో కూడా నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులు రుక్కమ్మ లింగయ్య అన్నయ్య నాగరాజు లకు అభినందనలు తెలిపారు అనంతరం నేత్ర దాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు.రాజాపూర్ గ్రామంలో నివసించే నేత్ర దాత బుగ్గే కొమురక్క (56) సంస్మరణ సభ, వారి స్వగృహం వద్ద సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర దాత సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. దుఃఖంలో కూడా నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకు నవీన్ కూతుర్లు సువర్ణ సుజాత, కుమారస్వామి లకు అభినందనలు తెలిపారు. అనంతరం నేత్ర దాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ తండ్రిని పరామర్శించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ తండ్రి ఆరెల్లి వెంకటి తో పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. డాక్టర్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారి వెంట పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సవరణ మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ 08 :**

సెంటినరీ కాలనీ లోని జిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ కాంట్రాక్ట్ మేనేజ్మెంట్ సెల్ జనరల్ మేనేజర్ గుండా మోహన్ రెడ్డి ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ తో పాటు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండా మోహన్ రెడ్డి సింగరేణి సంస్థలో సుమారు 41 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్వోటుజీఎంలు గుంజపడుగు రఘుపతి, బి.సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకట రమణ, ఎన్.రమేష్ అధికారులు కాశీ విశ్వేశ్వర రావు, జనార్దన రెడ్డి, పి.డి.సుధాకర్, బి.సుదర్శనం, కె.ఐలయ్య, బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్, కోల శ్రీనివాస్, రాజేశ్వరి తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

### ఆర్జీ-2 డివిజన్ లో.....

8వ కాలనీ లోని ఆర్జీ-2 డివిజన్ జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ కాంట్రాక్ట్ మేనేజ్మెంట్ సెల్ జనరల్ మేనేజర్ గుండా మోహన్ రెడ్డి ని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ మరియు ఏరియా ముఖ్య అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. జి.మోహన్ రెడ్డి సింగరేణిలో వివిధ హోదాల్లో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని జిఎం ఎల్.వి.సూర్యనారాయణ గారు అన్నారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జీఎం (ఐ %డ% పిఎం) ఏ.రవికుమార్, ఎస్ఓటు జిఎం ఎన్.వెంకటేశ్వర్ రావ్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం పర్సనల్ %డ% అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఓసిపి3 మేనేజర్ భరత్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, సర్వే అధికారి నర్సింగరావు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత,ఐటీ మేనేజర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రామగిరి లో ఘనంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద" కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో "నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు మీద" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్, ఈసి రాసపల్లి లక్ష్మణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పసరగొండ రంజిత, టిఏలు మల్క అఖిల, లింగాల సుప్రియ మరియు పంచాయతీ కార్యదర్శులు గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్లు సందవేన జ్యోతి, మేట్లు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రాస్తారోకో...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని బిఆరెస్ పార్టీ శ్రేణులు పెద్దపల్లిజిల్లా కేంద్రం రాజీవ్ రహదారి పై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన వాగ్దానలను మరిచిపోయి కొద్ది మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడాన్ని బిఆరెస్ పార్టీ ఖండిస్తున్నామని ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రంధాలయ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్లు పస్తేం హనుమంతు చంద్రశేఖర్ రెవెల్లి స్వామి కనుకుర్తి కార్తీక్ , నాయకులు పెంచల శ్రీధర్, బెక్కం ప్రశాంత్, వెన్నం రవీందర్, జుబేర్, అజార్, నటరాజ్, వైద శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, , అతిక్, ముభశీర్, సతీష్, జాపతి రాజు, గణపతి రాజేష్, లవన్ కుమార్, కమటం శ్రీధర్, గందు రంగయ్య, టింకు, ముత్యాల లక్ష్మణ్ గౌడ్, కేశవరెడ్డి మరియు మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, సతేంద్ర రాములు, నీలి శ్రీను, రామ్ రెడ్డి, సాగర్, శ్రీను, అరకుడి రామస్వామి, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్, మెట్టు సమ్మయ్య గౌడ్, తిరుపతిరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు విధి నిర్వహణలో చురుకుగా ఉండాలి

**సూర్య కమాన్‌పూర్**

గ్రామాల్లో పనుల్లో గ్రామ కార్యదర్శులు చురుకుగా విధులు నిర్వహించాలని కమాన్ పూర్ ఎంపీడీవో లలిత అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ విధి విధానాలు మరియు చేయవలసిన పనుల పై సలహాలు సూచనలు జరిచేసినారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు కాలువలను శుభ్రంగా ఉంచాలని త్రాగునీటి ట్యాంకుల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎం పి ఓ కాట భాస్కర్ ఉపాధి హామీ ఏపీలో లావణ్య, పంచాయతీ కార్యదర్శులు అమినా బాను అంబటి శంకర్ మొల్మూరి తిరుపతి రాం మోహన్ రాజ్ కుమార్ సాయిశ్రీ ప్రవళిక అమల తదితరులు పాల్గొన్నారు.

## పోతన కాలనీలో ఉద్యోగుల కుటుంబాలతో సిఅండ్ఎండి మమేకం

**-కాలనీలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న సిఅండ్ఎండి బలరాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా పోతన కాలనీ నందు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం కార్యక్రమం అనంతరం ఉద్యోగులు నివసిస్తున్న క్వార్టర్స్ లోకి వెళ్లి స్వయంగా అక్కడ ఉన్న సమస్యలను ఉద్యోగుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల పిల్లల చదువులు, ఆరోగ్య పరిస్థితులు తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగుల కుటుంబ సభ్యులు తెలియజేసిన కోతుల బెడద, కుక్కలు,కాలనీలో గత కొన్ని రోజుల క్రితం జరిగిన దొంగతనం విషయాన్ని వారికి వివరించారు. కాలనీలో సంచరిస్తున్న అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తుల పట్ల అధికారులకు సమాచారం ఇవ్వాలని, మన కంపెనీ సెక్యూరిటీ గస్తీ పెంచినట్లు సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం తెలిపారు. వారి వెంట డైరెక్టర్ (పా%డ%ఆపరేషన్స్) ఎన్.వి.కే. శ్రీనివాస్, ఏరియా జిఎం ఎల్.వి.సూర్య నారాయణ, ఎస్ఓటు జీఎం ఎన్.వెంకటేశ్వర్ రావ్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, మరియు ఇతర అధికారులు, కాలనీవాసులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి

**-మున్సిపల్ కౌన్సిల్ కు, ప్రజా ప్రతినిధులకు తీరని ద్రోహం చేసిన బీఆర్ఎస్ -రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

**1 సూర్య-గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆర కొర నిధులతో అభివృద్ధి మందకొడిగా సాగిందని ఇక్కడి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రధాన వ్యాపార కూడళ్లలో రూ.29.5 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టబోయే పనులకు శంఖు స్థాపన చేసిన నేపథ్యంలో ఆ నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చిందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచార హడావుడి తప్పా టియుఎఫ్ఐడిసి నుండి ఒక్క పైసా కూడా రామ గుండం కు విడుదల చేయలేదని చెప్పుకొచ్చారు.



రామగుండం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నిధుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని నగర అభివృద్ధికి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని, టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 కోట్లతో పాటు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కూడా విడుదల చేయించిన ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కే చెందుతుందని తెలిపారు. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వం రామగుండం నగర అభివృద్ధికి సంవత్సరానికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పుకున్నప్పటికీ, ఆ నిధులు పూర్తిస్థాయిలో రాలేదని, పనులు చేసిన కాంట్రాక్టర్ లకు బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి ఆ ప్రభుత్వ హయాంలో జరిగిందని వివరించారు. అదేవిధంగా పట్టణ ప్రగతి నిధులు మంజూరు అవుతాయనే నమ్మకంతో పనులు అప్పగిస్తే, పనులు పూర్తయిన తరువాత నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ లు ఇబ్బందులు పడ్డ రోజులను గుర్తు చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, నాయకులు అడ్డాల రామస్వామి, ఫక్రుద్దీన్, గణముక్కుల తిరుపతి, దుబాసీ మల్లేష్, పొన్నం లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండికి సమస్యలపై వినతి పత్రం

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



పోతన్న కాలనీలోని సమస్యలపై సింగరేణి సిఎండికి కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రంలో పోతన్న కాలనీలో దొంగల బెడదతో ఇబ్బందులకు నిద్రలేని రాత్రులు ఎన్నో గడుపుతున్నాము. దయచేసి పోతన కాలనీ రెండు గేట్ల వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేయగలరని పందులు కుక్కలు కోతుల బెడదతో పిల్లలను స్కూలు పంపించడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నా సందర్భాలు ఆ బాధ నుండి మమ్ములని విముక్తులను చేయగలరని కోరారు. సీసీ కెమెరాలు పెట్టించగలరనీ, కారు పార్కింగ్ కు స్థలం కేటాయించగలరనీ, వాటర్ ట్యాంకి కెపాసిటీ పెంచగలరు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయగలరనీ ,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయగలరని పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయగలరని పోతన్న కాలనీ ప్రజలు ప్రతి ఇంటిలో జరిగే శుభకార్యాలకు పబ్లిక్ టాయిలెట్స్ కు ఇబ్బందులకు గురవుతున్నారని పోతన్న కాలనీ అభివృద్ధి కమిటీ కోరారు. ఈ సందర్భంగా అడ్డాపురం చంద్రమౌళి ,సొప్పదండి దుర్గప్రసాద్,శ్రావణ్,సంజీవ్,నరసింహ వినతి పత్రం అందజేశారు.

## విదేశాల్లో ఉపాధి కోసం వెల్లేవారు నకిలీ ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



విదేశాల్లో ఉపాధి కోసం వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో జరుగుతున్న గల్ఫ్ మోసాల నివారణ, పాటించవలసిన నియమాల గురించి నిరుద్యోగ యువతకు, బాధితులకు, ఏజెంట్లకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డన్ లో గురువారం పోలీస్ శాఖ, ప్రొటెక్టర్ ఆఫ్ ఏమిగ్రాంట్స్ హైదారాబాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎక్సటర్నల్ ఎఫైర్స్ వారి ఆద్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గల్ఫ్ ఏజెన్సీలు, ఏజెంట్ లు ఇమిగ్రేషన్ యాక్ట్ 1983 నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని సూచించారు. ఏజెన్సీలు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీల వివరాలు, జీతభత్యాలు, ఇతర సమాచారాన్ని అభ్యర్థులకు సరిగ్గా తెలపాలన్నారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు ప్రభుత్వ లైసెన్స్ గల ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసాను పొందాలన్నారు.గల్ఫ్ కి వెళ్లే నిరుద్యోగ యువకులు అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800113090 లేదా 7428321144 వాట్సాప్ ద్వారా సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ లైసెన్స్ లేని ఏజెంట్లు తక్షణమే లైసెన్స్ ను పొంది నిబంధనలకు లోబడిపనిచేయాలని సరైన వీసా, డాక్యుమెంట్ లేనిది నిరుద్యోగ యువతను గల్ఫ్ దేశాలకు పంపించకూడదని నిబంధనలను పాటించని ఏజెన్సీలు, ఏజెంట్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అభ్యర్థులు ఏజెన్సీలచే మోసపోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారి సహాయం పొందగలరన్నారు. ఈ సందర్భంగా ఇమిగ్రేషన్ అదికారులు ఇమిగ్రేషన్ యాక్ట్ నియమనిబంధనల గురించి వివరిస్తూ, గల్ఫ్ ఏజెన్సీలు ఏజెంట్లు నిరుద్యోగ యువకులు బాధితులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రఘు చందర్,ఉమామహేశ్వర రావు, రవీంద్ర కుమార్ ,రంగ రెడ్డి, ఏజెన్సీ ల సభ్యులు పాల్గొన్నారు.

## కొందరికి కాదు అందరికి రుణమాఫీ చేయాలి

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలంటూ మానేరు బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజబింకర్ రాజన్న,మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు,సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,నేరెళ్ల ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు ఏసి రెడ్డి రామిరెడ్డి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం

**సూర్య ఎండపల్లి**



పర్యావరణంలో జీవరాశులన్నిటిని మనుగడకు మొక్కలు కీలకం పర్యావరణం అంతటిని ఓపికతో భరించేది భూమాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాటుదాం అమ్మ పేరు మీద మొక్క అనే కార్యక్రమంలో ఎండపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పడకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కొప్పు విజయ్ ఆధ్వర్యంలో 20 మంది కూలీలతో 40 చెట్లు నాటించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు నాటుదాం ఒక చెట్టు%॰% అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగస్వాములై తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు.నాటిన మొక్కలను అమ్మపై చూపించే ప్రేమ లాగా మొక్కలను కూడా ప్రేమతో పెంచాలన్నారు. మనం నాటి పెంచే మొక్కలు భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువు అందిస్తాయి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వి అశోక్, కారోబార్,బి. స్వప్న,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సౌదీలో గుండెపోటుతో మెట్‌పల్లి వాసి మృతి

**- గల్ఫ్ మృతునికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి..**

**- గల్ఫ్ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు రాజ గౌడ్**

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి పట్టణంలో నివాసం ఉంటున్న మండలం లోని ఆత్మ నగర్ గ్రామానికి చెందిన అల్లే రామస్వామి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియా వెళ్లాడు గత శనివారం సౌదీ లోనీ రియాద్ లో గుండెపోటుతో మృతి చెందాడు కాగా ఆయనకు భార్య నలుగురు పిల్లలు ఉన్నారు వార్త తెలిసిన వెంటనే ఆయన కుటుంబం శోభసంద్రంలో మునిగిపోయింది ముగ్గురు ఆడపిల్లలు జన్మించడంతో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం సౌదీ వెళ్లి కుటుంబాన్ని పోసిస్తాడు అనుకున్న కుటుంబ సభ్యులు రామస్వామి హఠాన్మరణం చెందడం తో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక చొరచూపి మృతదేహాన్ని వీలైనంత తొందరగా స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు ఆర్థిక ఇబ్బందులతోనే రామస్వామి గుండెపోటుతో మరణం చెందాడని సన్నిహితుల ద్వారా తెలిసింది ఆయన కుటుంబానికి దాతలు ఎవరైనా ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు పిల్లలు వేడుకున్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బోర్డ్ తొ పాటు రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలి. ప్రవాసి భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా పథకంలో సహజ మరణంను కూడా చేర్చాలి అని,గల్ఫ్ దేశాలలో లో ఉన్నవారికి అందరికి మంచి జరగాలి అని.కనీసం ఈ ప్రభుత్వం మేల్కొనాలి అని -ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా

## పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు ఎమ్మెల్యేకు వినతి పత్రం

**సూర్యా బోయినపల్లి**

బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల , విద్యార్థులకు బెంచీలు ,అదనపు తరగతి గదులు, మంచినీటి వసతి కొరకు ,బోర్ వెల్ మంజూరు కొరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు దయ్యాలా రాజశేఖర్ .తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీలలోబంగారు పతకం సాధించిన మెట్టు హాసినికి సన్మానం

**సూర్య మంథని**



జాతీయ కరాటే పోటీలలో తెలంగాణకు బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని ని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి సన్మానించి అభినందించారు. ఈనెల 16, 17, 18 తేదీలలో హర్యానాలోని పంచకుల ఒలంపిక్ భవన్లో నిర్వహించిన కాయి జాతీయ కరాటే పోటీలలో 17సంవత్సరాలు 68 కేజీలు కుమితి విభాగంలో మెట్టు హాసిని తెలంగాణకు బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా గురువారం రోజున మర్రివాడలోని కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఇంటి వద్ద తెలంగాణకు బంగారు పతకం సాధించిన హాసినిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జపాన్ సితోరియు కరాటే అకాడమీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటిపల్లి సమ్మయ్య, రాష్ట్ర రిఫరీ కమిషన్ కావేటిసమ్మయ్య, పిటి లక్ష్మణ్, ఇన్స్ట్రక్టర్ నాగెల్లి రాకేష్, కావేటి శివ, గణేష్, విష్ణు, హర్షవర్ధన్ భవాని, సాత్విక్, ఎండి షరీఫ్, కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరుతో రేవంత్ సర్కార్ మోసం.

**- మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



దేవుళ్లపై ఒట్టేసి ఆగస్టు 15లోగా రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలను, ఆ దేవుళ్లను మోసం చేసిందని మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ విమర్శించారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ల ఆదేశాలు మేరకు గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం ప్రధాన చౌరస్తాలో ధర్నా చేపట్టినట్టు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల ముఖ్య పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పాఠశాలలో బోర్వెల్ వేయించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్న బోర్ వెల్ అలాగే మోటారు చెడిపోవడం వలన విదార్థులు త్రాగునీరు. నీటి వసతి కోసం ఇబ్బంది పడాల్సి వచ్చిందని ఈ విషయాన్ని పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి శ్రీనివాస్ , స్థానిక మండల నాయకుల ద్వారా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ల దృష్టికి తీసుకెళ్ళగా, వెంటనే స్పందించి, గురువారం పాఠశాలలో నూతన బోర్వెల్ ను వేయించడం జరిగింది. లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన బోరు వేయించడానికి విశేష కృషి చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్ రెడ్డి, అందుర్తి గంగాధర్, అధికారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆ. శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హాఫీజా , సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

### రైతులందరికీ ఆంక్షలు లేకుండా

# 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి

**- బీఆరెస్ నేత 'చెల్మెడ' లక్ష్మీనరసింహారావు - బీఆరెస్ ఆధ్వర్యంలో రైతన్నలతో ధర్నా**

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజకవర్గస్థాయి రైతు రుణమాఫీ ధర్నా పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి చల్మెడ లక్ష్మీ నరసింహారావు చేతుల మీదుగా పాలాభిషేకం చేసి పూలమాలవేసి ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాస్తారోకో నిర్వహించి రైతన్న రుణమాఫీని వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు రూ 2 లక్షల రుణమాఫీ చేయడంలో ఆంక్షలు విధిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. వేములవాడ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాటలు చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని తెలిపారు. రైతన్నలకు ఏ మేరకు రుణమాఫీ అయిందో చెప్పాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని క్షుణ్ణంగా పరిశీలించి రైతు రుణ మాఫీ ప్రకటన విషయంలో 49 వేల కోట్లు అవుతుందని ప్రకటించి, తీరా మళ్లీ మీడియా సమావేశంలో చాలా సందర్భాల్లో 40 వేల కోట్ల వరకు అవుతుందని చెప్పి మళ్లీ క్యాబినెట్ సమావేశంలో 31 వేల కోట్లు అవుతుందని అన్నారు. బడ్జెట్లో 25 కోట్లు పెట్టి, చివరికి 17వేల934 కోట్లు రూపాయల రైతు రుణమాఫీ విడుదల చేశారన్నారు. స్టేట్ లెవెల్ బ్యాంక్ కౌన్సిలింగ్ మీటింగ్ లో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ 17 వేల 934 కోట్లు రైతు రుణమాఫీ విడుదల చేస్తే రైతన్నలకు చివరికి 7500ల కోట్లు మాత్రమే జమ అయిందని స్వయంగా ఒప్పుకున్నారని, ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి రైతన్నకు రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు పాస్ బుక్ లు ఉంటే సరిపోతుందని చెబుతూ మరి మాటలకు స్పష్టత లేకపోవడం వారికే తెలియాలన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రైతు రుణమాఫీపై మాట్లాడుతుంటే అసలు ఏ మంత్రి ఏ శాఖకు పనిచేస్తారో మంత్రులకు స్పష్టత అనేది ఉందా అని ఈ రోజు రైతన్న పక్షాన అడుగుతున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ప్యాక్స్ చైర్మన్లు బండ నరసయ్య, తిరుపతి రెడ్డి, రామ్మోహన్ రావు, కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, మండల అధ్యక్షులు సత్తిరెడ్డి, మేకల ఎల్లయ్య, గోస్కుల రవి, పట్టణ సీనియర్ నాయకులు పొలస నరేందర్, శ్రీకాంత్ గౌడ్, రవికుమార్, అజిత్ రావు, మాజీ ఎంపీపీలు చంద్రయ్య గౌడ్, గంగం స్వరూప మహేష్, మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హనుమాన్లు, ఆర్ సి రావు, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నరసయ్య, ఈర్లపల్లి రాజు డప్పుల అశోక్, పెగ్గర్ల రమేష్ రావు, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మహేందర్ యాదవ్, అంజద్ పాషా, హరీష్ గౌడ్, సందీప్, మైలారం రాము, రాకేష్, రఫిక్, ఉమర్, లిక్కిడి మహేందర్, రవి చంద్ర, వంగ రవీందర్, ముస్కరి కిరణ్, ప్రతాప్, దయ్యాల కమలాకర్, ఉప్పులుటి గణేష్, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసి, ప్యాక్స్ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రామిరెడ్డి ఆశయ సాధనలో పయనించాలి

**- జిల్లా అధ్యక్షులు కూర అంజిరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యార్థుల చదువు కోసం,వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించిన బహుదూర్ వెంకట రామారెడ్డి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పయనించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర అంజిరెడ్డి పిలుపు నిచ్చారు.రాజా బహుదూర్ వెంకట రామి రెడ్డి 155 వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లాలో నూతనంగా నిర్మించిన రెడ్డి భవనంలో ఈ వేడుకలు జరగగా వెంకట రామారెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిలో పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని,కృషితో నాస్తి దుర్భిక్షం అని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు అంజిరెడ్డి పేర్కొన్నారు.రాజ బహుదూర్ వెంకట్రామిరెడ్డి నిరుపేద రెడ్డిలకు ముఖ్యంగా అన్ని వర్గాల వారికి ఇతోదికంగా సేవ చేశారని విద్యాసంస్థలను నెలకొల్పుతు వసతి గృహాలను సైతం ఏర్పాటుచేసి తన ఆస్తులను కూడా త్యాగం చేసిన మహానుభావుడన్నారు.నిజాం కాలంలో కోత్వాల్ గా ఎనలేని సేవ చేశారు.ఈ సందర్భంగా వెంకటరామ రెడ్డి ఆశయాల కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రాంగణంలోని వివిధ నిర్మాణాల గురించి ఆర్థిక లావాదేవీల గురించి తెలియజేస్తూ భవిష్యత్తు కార్యాచరణలను ప్రకటించారు.తదనంతరం గత వార్షిక పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన రెడ్డి బిడ్డలకు నగదు పారితోషకాలు అందిస్తూ పిల్లల తల్లిదండ్రులను సత్కరించారు. పారితోషకాలు పొందిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దూరు రాంరెడ్డి,మాజీ అధ్యక్షులు కోర్ కమిటీ సభ్యులు పూర్మాణి రామలింగారెడ్డి,పాతూరి మహేందర్ రెడ్డి, బాణాపురం రంగారెడ్డి,పొన్నాల బాల్ రెడ్డి,జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులు,గ్రామాల అధ్యక్షులు,కుల బంధువులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణం 15 వ వార్డులో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అవార్డు కౌన్సిలర్ ఆకునూరి విజయ నిర్మల బాలరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో వివిధ రోగాలకు సంబంధించిన వైద్య ఖర్చులకు గాను ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరు కాగా ఈరోజు అవార్డు కౌన్సిలర్ ఆకునూరి విజయ నిర్మల బాలరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిరుపేదల దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి ఈ డబ్బులను విడుదల చేయడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## వయ్యారి భామ కలుపు నిర్మూలన పై రైతులకు అవగాహన

**సూర్య బోయినపల్లి**

జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం లోని తడగొండ గ్రామములో వయ్యారిభామ కలుపు నిర్మూలన మీద ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఈ వయ్యారిభామ అనే పేరు కలిగిన ఈ మొక్క అత్యంత ప్రమాదకరమైన కలుపు మొక్క, అత్యంత సులభంగా వ్యాపిస్తూ, ఎపుగా పెరిగి పంట పొలాలను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. దీంతో పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని అంతేకాక ప్రజల పశువుల ఆరోగ్యం పైన కూడా అధికమైన దుష్ప్రభావం చూపిస్తుందని తెలిపారు. పంట పొలాల్లో మొలచిన వయ్యారిభామను గ్రామంలో సామూహికంగా పూత పూయకముందే వేర్లతో సహా పీకి బురదలో తొక్కేయాలని సూచించారు. ఆ తరువాత రావెప్ విద్యార్థినులు రైతులతో కలిసి గ్రామములో గల వయ్యారి భామ మొక్కలను పీకి శుభ్రంగా ఉంచాలని గ్రామ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు జిల్లాస్థాయి ఆత్మ కమిటీ మెంబర్ అయిన గుడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ రైతులందరూ సామూహికంగా ఈ వయ్యారి భామ నిర్మూలనకు కృషి చేస్తామని తెలియచేశారు. తదుపరి రైతులు పండిస్తున్న ప్రత్తి, వరి, కంది పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పొలాస శాస్త్రవేత్తల బృందం డా.పి.రవి, డా. గోన్యనాయక్, డా. బలరాం , అభ్యుదయ రైతులు బుర్ర రాజు, లక్ష్మా రెడ్డి, రాజిరెడ్డి, కోరేపు మహేందర్, తుమ్మరి మహేష్ , వంచ కనకారెడ్డి , గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం రావెప్ విద్యార్థినులు , రైతులు పాల్గొన్నారు.




## ప్రతి నెల ఒకటవ తేదీ నాడు వేతనాలు చెల్లించాలి

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో 010 పద్దు ద్వారా ప్రతినెలా వేతనాలు ఒకటవ తేదీ నాడు చెల్లించాలని,ప్రమోషన్స్,ట్రాన్స్ఫర్స్ చేయాలని,హెల్త్ కార్డ్స్,కంపేసినేట్ అపాయింట్మెంట్స్ ఇవ్వాలంటూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేష్,ఏ.చంద్రశేఖర్,కే.బాలరాజు,జి. అంజయ్య, ఎన్.శోభారాణి, ఏ.రేణుక,ఏ.జ్యోతి,వై. సరిత,ఎన్.ప్రభాకర్,ఏ.శివకుమార్ రెడ్డి,ఎస్. కవిత,కె. సత్యనారాయణ,పి.నరేందర్ రెడ్డి,జి.జిశ పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసనగా సిరిసిల్ల పట్టణ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేక నిర్వహించారు.రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో తెలంగాణ తల్లి విగ్రహం పట్ల, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్ల ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఈరోజు బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలతో వందనాలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని వారి మాటల్ని చిన్నపిల్లలకు నేర్పిస్తున్నాడని తద్వారా సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కెసిఆర్,కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుడూరి ప్రవీణ్ ,సెస్ డైరెక్టర్ దర్శం లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చెయాలి

## - ప్రధాన రహదారిపై నిరసన - తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య గంభీరావుపేట**

ఎలాంటి షరతులు లేకుండా రైతులకు పంట రుణమాఫీ చేయాలని, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ లు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంభీరావుపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నాయకులతో కలిసి బైఠాయించి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అందరికి రెండు లక్షల రుణాలు మాఫీ చెయ్యాలని తహసిల్దార్ భూపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రుణాలు మాఫీ చేసే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఆగస్టు 15 వరకు అందరికీ రుణాలు మాఫీ చేస్తామని చెప్పి, సగం కూడా రుణాలు మాఫీ చేయలేదని ఆరోపించారు. మాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, చిన్న చిన్న కారణాలతో రైతులకు రుణాలు మాఫీ చేయడం లేదని దుయ్యబట్టారు. పాస్ బుక్ లేదని, రేషన్ కార్డు లేదని ఆధార్ కార్డులో పేరు తప్పు ఉందని కొందరికి మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుంటుందని మండిపడ్డారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

**- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.**

మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షుడు పెదవేని వెంకట్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి గోగు లింగం యాదవ్ ముచ్చర్ల మల్లేశం యాదవ్ కమ్మరి రాజారాం ధ్యానబోయిన రాజేందర్ ఎగదండి స్వామి,ఏడబోయిన రాజు గడ్డి హరీష్ శేఖర్ గౌడ్ మెండే సుమన్ యాదవ్ వహిద్ ఆకునూరి రాజేందర్ ఎగదండి రవి బండ రమేష్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారుఆకునూరి రాజేందర్ ఎగదండి రవి బండ రమేష్ బిక్షపతి నారాయణ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.









### ఈడి ఆఫీస్ వద్ద నిరసనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

సెబీ చైర్మన్ రాజీనామా చేయాలని, దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో ఈడి ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదారాబాద్ లోని గన్ పార్క్ నుండి ర్యాలీగా బయలుదేరి నిరసనలో పాల్గొన్నారు.

## చిరంజీవిపై అభిమానంతో రక్తదానం

**సూర్య వేములవాడ**



మెగాస్టార్, పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్బంగా మెగా అభిమానులు గురువారం రక్తదానం చేసారు. రక్తదానం చేసినవారిలో దూరిశెట్టి అరుంటేజాచారీ (83సార్లు), బొజ్జ సోజన్ (20సార్లు), బాణాల గోపి (16సార్లు), మామిడల విజయ్ (11సార్లు), మిగుతా అభిమానులు రక్తదానం చేసి, అభిమానం చాటుకున్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్బంగా రక్తదానంతో పాటు చెట్లు నాటారు.

## బీజేపీ పార్టీ జిల్లా కన్వినర్ గా మల్లారపు సంతోష్ రెడ్డి

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలానికి చెందిన మాల్లరపు సంతోష్ రెడ్డి నీ బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ గా బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నియమించడం జరిగింది. వీరితో పాటుగా కో కన్వీనర్ లుగా సిరికొండ శ్రీనివాస్,మిరియాల్కర్ బాలాజీ,బార్కం లక్ష్మి లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాల్లరపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా జిల్లాలో అత్యధిక పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి జిల్లాను అగ్రస్థానంలో వుంచుతానని సంతోష్ రెడ్డి అన్నారు. ఈ నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలకు సంతోష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముష్టిపల్లి గ్రామం పదో వార్డుకు చెందిన చీమ సంతోషి(30) పొలం పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే దారిలో కాలుజారి బావిలో పడి మృతి చెందారు. భర్త మహేష్ (35)నెలరోజుల క్రితమే గల్ఫ్ వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు కృతిక 9 మూడవ తరగతి,విహాంత్ 7 ఒకటవ చదువుతున్నారని తెలిపారు.

## రైతులను కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**సూర్య ముస్తాబాద్**

రైతులకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని ముస్తాబాద్ మండలములోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహము వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున దార్న కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు శరత్ రావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులకు మోసం చేస్తున్న ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. యావత్తు దేశములో తెలంగాణ వ్యవసాయంపై ఆధారపడి జీవించే రాష్ట్రం రైతులను మోసము చేసి డిసెంబర్ 9 నాడు బ్యాంక్ లో వెళ్ళి రెండు లక్షల రుణమాఫీ తెచ్చుకోండి అని చెప్పిన రేవంత్ రెడ్డి రైతు బంధు ఎటు పాయె, రైతు భీమా ఎటు పాయె ,రైతు భరోసా ఎటు పాయె అంటూ రైతులను మోసము చేస్తూ,రైతులకు కన్నీరు పెట్టిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎద్దు ఏడ్చిన ఏవూసం,రైతు ఏడ్చిన రాజ్యము బాగుపడ్డట్టు చరిత్రలో లేదు,రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పడం కాదు,ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు 2లక్షల రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోరుతున్నాము. లేని యెడల ప్రతి రైతుకి రుణమాఫీ అయ్యేంతవరకు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు.

## విధి నిర్వహణలో అంకిత భావం జీఎం కు ప్రశంస

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందనలు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నెల 15వ తేదీన ఆయనకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రశంసా పత్రంను కలెక్టర్ అందజేశారు. సింగరేణి సంస్థలో బొగ్గు తీయడమే కాకుండా, భూసేకరణలో తన వంతు పాత్ర వహిస్తున్నందుకు ఆయనను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును వెనక్కి తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

మాదిగల ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు సిరిసి ల్లలో చలో కలెక్టరేట్ కార్య క్రమం చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాలలంతా ర్యాలీగా రగుడు చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు తరలివచ్చారు అనంతరం కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని సుప్రీంకోర్టు పరిధిలో లేకపోయినా బిజెపి పార్టీ రాజ్యాంగం 341 ఆర్టికల్ లో పార్లమెంటులో ఒకట్ల మూడవ వంతు మెజార్టీ ఉంటేనే కుల విభజన జరగాలని ఉండగా సుప్రీంకోర్టు ద్వారా అమలు చేయించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు అప్పిలుకుపోయి సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే విడుదలవారీగా మాలలంతా ఐక్యమై ఉద్యమిస్తామని రాగుల రాములు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్లు వంకాయల భూమన్న,తుంగ శివరాయం,జంగం అంజన్న, రాకేష్,కొంపల్లి నరసన్న,కోప్ప క్రిష్టయ్య, రెడ్డిమల్ల సత్యనారాయణ, సిరిగిరి రమేష్, బాలయ్య,లింగం రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి...చిరు సత్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కట్కూరి శంకరయ్యను బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. గత రెండు రోజుల క్రితం ఈయనకు పన్నూరు క్రాస్ రోడ్ లో రూ.80 వేల విలువచేసే ఒక బంగారు ఆభరణం దొరికింది. ఈ ఆభరణం పోగొట్టుకున్న ఎన్.సి క్వార్టర్ కు చెందిన అడ్రియాల ఇంజనీర్ సత్యనారాయణ తమ వస్తువు శంకరయ్య వద్ద ఉందని తెలుసుకుని వెళ్ళాడు. వెంటనే శంకరయ్య ఈ బంగారు వస్తువు వారికి ఇచ్చేసాడు. దానికి కృతజ్ఞతగా నిజాయితీతో ఉన్న శంకరయ్యను ఇంజనీర్ సత్యనారాయణ సన్మానించి, రూ.5 వేల నగదు,పండ్లు అందించారు. ఇంత నిజాయితీగా ఉన్న శంకరయ్య ను పలువురు అభినందించారు.

## ఓసీపీ-2 భారీ ప్రమాదం పై డీ.డీ.ఎం.ఎస్ విచారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి అర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 భారీ ప్రమాదం పై గురువారం హైదరాబాద్ నుంచి వచ్చిన డీ.డీ.ఎం.ఎస్(మైనింగ్) బానోత్.వెంకన్న విచారణ చేపట్టారు. గత నెల 16 వ తేదీన జరిగిన ప్రమాదంలో ఫిట్టర్ ఉప్పుల వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ గాదం.విద్యాసాగర్ మృతి చెందిన విషయం విధితమే. ఈ సంఘటనలో ఇప్పటికే ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ ను, షిఫ్ట్ ఇంచార్జ్ నారాయణ ను యజమాన్యం బదిలీ చేసింది. ఇక ఈ సంఘటన నుండి బయటపడి, ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు కార్మికులు ముధం సమ్మయ్య, ఎర్ర శ్రీనివాస్ రాజులతో పాటు పలువురిని ఆయన విచారణ చేస్తున్నారు.

# రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చంద్రంపేట చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో చేపట్టారు. సిరిసిల్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చంద్రపేట చౌరస్తా వద్ద రైతులతో కలిసి ధర్నా రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు రైతులను మోసం చేస్తూ రుణమాఫీ పూర్తయిందని చేతులు దులుపుకుందన్నారని,40 శాతం కూడా రుణమాఫీ జరగలేదని మిగతా వారందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విడుదలవారీగా ఉద్యమాలు చేపడతామని ఈ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి గూడూరు ప్రవీణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి,లింగంపల్లి సత్యనారాయణ,సెస్ డైరెక్టర్ దారం లక్ష్మీనారాయణ,బొల్లి రామ్మోహన్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

